ప్రఖ్యాత కథా రచయిత శ్రీ చాసో సమర్పిస్తున్న మినీ కథల పరంపర

# మనసు

కె.ఎ.ఎస్. తల్పసాయి

అప్పుడు నాకు పదమూడేళ్ళు.

నామనసుకు పదారేళ్ళు. రాము నా ఈడు వాడు. నా స్నేహితుడు.

శివాలయ ప్రాంగణంలో ధ్వజస్తంభపు చిరుగంటల ధ్వనులు ఆలకిస్తుంటే, ప్రసాదంమీదికి మనసు మళ్ళించేవాడు. హోమ్ వర్కు చేయలేదని మధనపడు తోంటే, స్కూల్ ఎగగొట్టమని సలహా ఇచ్చేవాడు పిల్లగాలికోసం చెరువు గట్టుకు చేరితే, 'పిల్లగాలి కోసమా!' అని రెట్టించి, వగలబడినవ్వి, నా అంతరంగంలో క్రొత్త ద్వారాలు తెరిచేవాడు.

అతను, నేను, జీడిమామిడి తోటలో తిరిగేవాళ్ళం. సరివీ తొపులో పరిగెత్తే




వాళ్ళం. మామిడితోటలో కూర్చుని పిచ్చాపాటి కబుర్లు చెప్పుకొనేవాళ్ళం.

అతనంటున్నాడు చేతిలో తీసికొన్న సంపెంగపూవును ఆఘ్రాణిస్తూ:

"నీ మనసు మారాం చేయదా?" అని.

"మేటవేసిన, ఇసుక ఎత్తులు, పల్లాలు, నున్నని ఉపరితలాలు - ఎంత అందంగా వున్నాయి - వాటిని తడమాలని, వాటిపై పొర్లిపొరలాలని నీకులేదా?" అని.

చెరువులో నే విసిరిన రాయికి అలలు ఒక దానివెంట ఒకటి వర్తులాకారంగా విస్తరిస్తూ, ఒడ్డున చేరుతోన్న అలలు. నా అంతరంగంలో అలలు—అతను రేపినవి. కోర్కెల తీరానికి తగిలి విరుచుకొని పడుతున్నాయి.

"ఈ నిర్మానుష్య ప్రదేశానికి, ఎవరన్నా వస్తే, ఏం చేస్తావు నువ్వు?"

"ఎవరన్నా అంటే?"

"నీకు తెలియదా?"

"ఉహూఁ!"

"అయితే, నీమనసును అడుగు"

పున్నమినాడు కడలి అలజడి చెందుతోన్నట్టు, మనసు నిలకడ తప్పుతోంది.

ఏదో అలికిడి అయిన చప్పుడు. ఉలిక్కిపడి వెనుదిరిగి చూశాను. మా వెనుక ఎవరో క్రొత్తవ్యక్తి నుంచుని వున్నాడు. ఈత ఆకులు కోసుకోటానికి వచ్చాడు. సంస్కారం లేకుండా, బుజాలవరకు జీరాడుతున్న గిరిజాల జుత్తు. మోకాళ్ళను కూడా కప్పేసే పొడుగుచేతుల షర్టు. వయస్సు పదారేళ్ళు వుండవచ్చు! మరి, మనస్సో? నాకు తెలియదు.

చింతగింజల్లాంటి కళ్ళు! బత్తాయిపండు రంగు చాయ! చూడటానికి ఆకర్షణీయంగా వున్నాడు!

ఎంత సేపటినుండో మా ఊసులు వింటున్నట్లున్నాడు!

రాముం అడుగుతోన్నాడు: "నువ్వేం చేస్తావో చెప్పు?"

అతనుపలుకడు. కళ్ళు నవ్వుతోన్నాయి.

"ఎవరున్నారిక్కడ? మనమేగా! భయము, సంకోచం ఎందుకు?—మనసు విప్పి చెప్పు!"

అతను తారాజువ్వలా దూసుకొంటూ, మెరుపులా మటుమాయమయ్యాడు. వాడి కోసం వచ్చిన పిల్ల తోట చివర తొంగి చూస్తున్నది.

# పందెం



ఘంటికోట విశ్వనాథం

"పది రూపాయలు పందెం! ఈ నేరేడు చెట్టు ఎవరూ ఎక్కలేరు...."

చుట్టూ వున్న స్నేహితులతో అన్నాడు శ్రీను.

వాళ్ళంతా కలిసి పదిమంది ఉంటారు. అందరూ కాలేజీ కుర్రాళ్ళే. ఆదివారం సరదాగా గడుపుదామని శ్రీను వాళ్ళింటికి వచ్చేరు. వర్షం పడుతున్నంతసేపు ఇంట్లో కేరమ్స్ ఆడుకొని వాన వెలిసి, ఎండ పొడ వచ్చేక బయటకి వచ్చేరందరూ. ఇంటి కెదురుగా ఉన్న నేరేడు వాళ్ళని గమనిస్తూ ఉంది.

"నేను ప్రయత్నిస్తాను" అన్నాడు చెట్టును పరీక్షిస్తూ సత్యం.

అక్కడ వున్నవాళ్ళలో అందరికంటె కొంచెం వయసులో పెద్దవాడు సత్యం. తనకంటె చిన్నవాడు సవాల్ చేయడం అతనికి నచ్చలేదు.

"ప్రయత్నిస్తానంటే లాభం లేదు. చెట్టెక్కగలవా లేదా?" ప్రశ్నించాడు శ్రీను.

"సరే! ఎక్కి చూపిస్తాను" కాండాన్ని చేతితో తాకుతూ అన్నాడు సత్యం. అంతకుముందు వర్షం పడటంవలన అంతా తడితడిగా వుంది.

శ్రీను వయసులో సత్యంకంటె చిన్నవాడయినా అతని తెలివితేటలు అమోఘం. లాభం లేనిది ఏ పనీ చెయ్యడు. వర్షాకాలం తడిసిన చెట్టెక్కడం తేలిక కాదని తెలుసు కాబట్టే ధైర్యంగా పందెం కాసేడతను.

సత్యం పొక్కా, పేంటు విప్పి బనీను డ్రాయరుతో చెట్టెక్కడానికి సిద్ధపడ్డాడు. చుట్టూ వున్న కుర్రాళ్ళంతా సత్యం వంక చూసేరు. అందరి మొహాల్లోనూ ఆత్రుత. సత్యం ఎక్కగలడా లేడా అని! కొంత మంది, పళ్ళెప్పుడు తెంపుతాడా తిందామని చూస్తున్నారు.

సత్యం చెట్టు దగ్గరగా వెళ్ళి రెండు చేతులను కాండానికి రెండు వైపులా వేసి, చేతులతో గట్టిగా పట్టి పైకి ప్రాకేడు. చెట్లెక్కడం అతనికి కొత్త కాదు. ఆ ధైర్యంతోనే చెట్టెక్కడానికి సాహసించేడు. కాని తేమగా ఉండడం వలన చేతులకి అప్పుడప్పుడు పట్టు దొరకడంలేదు. కాళ్ళు మధ్య మధ్యలో జారుతున్నాయి.

"జాగ్రత్తరేయ్! పడ్డావంటే పూచీ నాదికాదు!!"

కిందనుండి అరిచేడు శ్రీను.

"పడనీవోయ్! శరీరం గట్టిపడుతుంది."

విశ్వం జోకుకి అంతా నవ్వేరు.

సత్యం ఇవేవీ లెక్కచెయ్యడంలేదు. మెల్లిమెల్లిగా మీదికి జరుగుతున్నాడు. రెండు నిముషాలు కష్టపడితే చాలు! శాఖ ఒకటి చేతికందితే చాలు!! తను పడే శ్రమకి ఫలితముంటుంది.

కొంచెం కొంచెం ప్రాకుతూ శాఖనొక దానిని పట్టుకొని పైకెగబ్రాకి, దానిమీద కూర్చుని విజయగర్వంతో కిందకి చూస్తూ.

"ఇప్పుడేవంటావ్! చెట్టెక్కగలిగేనా లేదా" అరిచేడు సత్యం.

శ్రీను ఏమీ మాట్లాడలేదు. ఈవిధంగా పందెం కాసి ఓడిపోవడం అతనెప్పుడూ ఎరగడు. పది రూపాయలకు నీళ్ళొదులు కొన్నాడు మనసులో.

"ఒరే ఎలాగూ ఎక్కేవు. కాసిని పళ్ళు తెంపి కిందపడేయరా. నీ పేరు చెప్పుకొని తింటాం." కిందనుంచి శరత్ అన్నాడు. అందరూ దానికి వంత పాడారు. సరే నన్నట్టుగా పళ్ళకోసం ఇంకో కొమ్మ మీదికి మారేడు సత్యం.

మీదనుండి ఒకటీ, ఒకటీ తెంపిన పళ్ళ గుతులు కిందికి వదులుతున్నాడు సత్యం. ప్రతి గుత్తిలో తనో రెండో మూడో రుచి చూస్తున్నాడు. తియ్యగా అమృతంలా ఉన్నాయి పళ్ళు.

"ఇక దిగమంటారా నన్ను?" చివర కొమ్మ నుంచి అరిచేడు సత్యం.

"ఒరే, నీ నెత్తిమీది గుత్తిచూడు. చాలా బాగుందది. అదొక్కటీ తెంపేసి దిగిపో." చెట్టు కింద గుంపులో నుంచి ఆచారి అరిచేడు.

తలపైకెత్తి చూసేడు సత్యం. తనకి కొంచెం మీదుగా పెద్ద గుత్తి ఒకటి కన్పించింది. పెద్ద పెద్ద పళ్ళతో బరువుగా వ్రేలాడుతూంది. ఒక చేత్తో పక్కనున్న కొమ్మ పట్టుకొని రెండో చేత్తో గుత్తిని అందుకోబోయేడు. కాని అది చేతికందలేదు. మునివేళ్ళ మీద నిలబడి అందుకోడానికి ప్రయత్నం చేసేడు.

అంతే! బేలన్సు తప్పి ముందుకు తూలిన సత్యం, ఆసరా కోసం కొమ్మనొక దానిని పట్టుకొన్నాడు. పెళుసుగా ఉన్న ఆ కొమ్మ, బరువుకి ఆగలేక ఫెళ ఫెళమని విరిగింది. అంచెలంచెలుగా నేల మీదకి పడిపోతున్న సత్యంని స్నేహితులంతా కలిసి పట్టుకున్నారు.

సత్యంని అంతా బాగా కాశారు. ఒక్క దెబ్బ తగలకుండా పట్టుకున్నారు. పట్టుకున్న అందరికీ చేతులు బెణికేయి.

---

అది ఓ స్కూలు.




అందులో అన్ని సౌకర్యాలు వుంటాయి. అక్కడి ఉపాధ్యాయులు — మార్గదర్శకులు!! — పిల్లల మనస్తత్వాన్ని బట్టే నడుచుకుంటారు. యే పిల్లవాడు ఏది కావాలన్నా నిమిషాల మీద ఏర్పాట్లు చేస్తారు. దాన్లో ధనవంతుల బిడ్డలు తప్ప. చలిచీమల పిల్లలు చదవడానికి తాహతు అడ్డొస్తుంది.

ఆ స్కూల్లో "ఫ్రీ ఆర్ట్స్" విభాగం ప్రత్యేకంగా వుంది. అక్కడి విద్యార్థులకు కళలలో అవగాహన కలిగించడం ఆ స్కూలు లక్ష్యాలలో ఒకటి. దాన్లో చేరిన విద్యార్థికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వబడుతుంది. ఆ అబ్బాయి ఎన్నుకున్న విషయంలోనే అతనికి శిక్షణ ఇవ్వబడుతుంది.

ఒకానొక రోజు ఆ స్కూల్‌ను చూద్దామనుకుని వచ్చిన మంత్రిగారు ఫ్రీ ఆర్ట్స్ సెక్షన్ కూడా సందర్శించాలని సంకల్పించుకున్నారు.

పిల్లలు ఎవరి పనులలో వాళ్ళు నిమగ్నులై అక్కడున్న సామగ్రితో "మినీ కళాఖండాలు" సృష్టిస్తున్నారు. అందులో మట్టితో మూర్తులను తయారుచేస్తున్న అబ్బాయిపైన మంత్రిగారి చూపు నిలిచి పోయింది.

అతన్ని సమీపించి జిజ్ఞాసగా "అబ్బాయ్! ఏం చేస్తున్నావు" అని అడిగారు. మంత్రిగారి పిలుపుకు కూడా తన పనిలోనుండి దృష్టి మరల్చకుండానే "మా మాస్టర్ గారిని తయారుచేస్తున్నాను" జవాబిచ్చాడు. మంత్రిగారు మాస్టర్ గారివైపు చూసి ముసి ముసి నవ్వులు చిలకబోశారు. మళ్ళీ ఆ అబ్బాయి భుజంమీద ప్రేమగా చేయి వేసి "బాబూ! మంత్రిగారి బొమ్మను చేయరాదా?" అని ప్రశ్నించారు.

ఆ అబ్బాయి ఒక్కక్షణం తన పనిలో నుండి బయటపడి, వేళ్ళ మధ్య అంటుకున్న మట్టిని లాగేస్తూ తలెత్తి మంత్రిగారి ముఖంలోకి చూసి "క్షమించండి. అందుక్కావలసిన పేడ నా దగ్గర లేదు" అని జవాబిచ్చాడు. ★

---

చిరంజీవి చురుకుదనం చూసిన వారందరూ చలాకీ కుర్రాడనే వారు.




చలాకీ కుర్రాడు చాన్నాళ్ళనుంచి ఒక విషయం ఆలోచిస్తూండేవాడు. అది సులువుగా డబ్బు సంపాదన గురించి. ఐతే ఓ రోజు లైబ్రరీలో కూర్చుని ఒక తెలుగు పత్రికలో పడ్డ ప్రకటన తనని ఆకట్టుకుంది. అతి సులువుగా ఎక్కువ డబ్బు సంపాదించేందుకు మార్గమది. ఒక్కసారి ఆనందం పటలేక ఎగిరి గంతేయాలనుకున్నాడు. చుట్టూ లైబ్రరీలో దీక్షగా చదువుకుంటున్న వాళ్ళని. గోడమీద 'నిశ్శబ్దం'